epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

SAMAYAM

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 338 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 21 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## అగ్ని-5 బాలిస్టిక్ మిస్సైల్ విజయవంతం

**ఒడిశాలోని అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ప్రయోగం**

- 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సత్తా
- అణ్వాయుధాలను మోసుకెళ్లగల సామర్థ్యం
- కచ్చితత్వంతో లక్ష్యాన్ని తాకినట్లు తెలిపిన అధికారులు
- రక్షణ రంగంలో భారత్ మరో కీలక ముందడుగు

4






4

## ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

## వచ్చే ఏడాది మార్చిలోగా 10 లక్షల ఇళ్ల నిర్మాణం

- నెల రోజుల్లో మూడు లక్షల కుటుంబాలకు గృహ ప్రవేశాలు
- ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే
- గృహ నిర్మాణ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏడాది కాలంలో రూ.2,013 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం



**నంబర్ వన్-అమరావతి:** రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిళ్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం

మిగతా 5 లో

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

- జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు
- రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్
- రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో సీఎం





# లోక్ సభలో సంచలన బిల్లు

**ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించేలా బిల్లు**



- ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన
- బిల్లుల కాపీలను చింపి అమిత్‌షా పైకి విసిరేసిన విపక్ష సభ్యులు
- అభ్యంతరాలుంటే జేపీసీకి తెలియజేయాలన్న హోం మంత్రి
- విపక్షాల నిరసనల నడుమ మూడు బిల్లులను సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా

4

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లుతో సహా మూడు బిల్లులను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. బిల్లుల కాపీలను విపక్ష సభ్యులు చింపి అమిత్ షాపైకి విసిరారు.

## కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం

**నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి...**

- కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో విషాద ఘటన
- పాఠశాల సమీపంలోని నీటి కుంట లో పడి ఆరుగురు చిన్నారుల మృతి
- మృతులంతా ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులుగా గుర్తింపు
- ఆడుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంట లో పడిపోయిన చిన్నారులు



5



## హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్



**హైదరాబాద్ :** రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి

మిగతా 2 లో



## రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

- బాధ్యత లేదన్నట్లుగా తప్పించుకుంటే ఎలా
- భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయ స్థానం

2

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్,ఆగష్టు20 :** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

## బాధ్యత లేదన్నట్లుగా తప్పించుకుంటే ఎలా

## భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ

**హైదరాబాద్,ఆగష్టు20 :** రామంతపూర్ గోఖలే నగర్ మృతుల కేసులో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులేనని వ్యాఖ్యానించింది. ఎయిర్టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. జీహెచ్ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్టెల్ తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్-టె-ల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటు-న్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి నోటీ-సులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీ-జీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీ-జీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.

# జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఆగష్టు20 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

# బొగ్గుగని కార్మిక సంఘం నేతగా కొప్పుల ఎన్నిక

**హైదరాబాద్,ఆగష్టు20 :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కవిత అధ్యక్షురాలుగా ఉండగా ఇప్పటికే ఆమెను తొలగించారు. దీంతో ఆమె కార్యకలాపాలకు దూరంగా ఉంది.





# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు-పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు-పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి..



రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయి-ంతే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె-బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# రాజీవ్‌కు సీఎం తదితరుల నివాళి

**హైదరాబాద్ :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

## 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

## ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్ట్20 :** రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

**హైదరాబాద్ :** మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు-చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

## సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత

## భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక

**హైదరాబాద్,ఆగష్టు20 :** భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు



# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు**
**కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు**
**ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి**
**కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే**
**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్:** పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

## యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం

**ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు**
**కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు**
**మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము**
**అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్**

**హైదరాబాద్,ఆగష్టు20 :** ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు.మాకు ఢిల్లీలో ఆజ్ఞాపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.

## యూరియా కొరత తీర్చండి

**లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక**

**హైదరాబాద్,ఆగష్టు20 :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

**హైదరాబాద్,ఆగష్టు 20 :** తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎ-క్సై-÷-సజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట,ఆగష్టు20 :** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

## గిరిజన తండాల్లో రోడ్లు, మౌళిక వసతులకు పెద్దపీట

**గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు**
**ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**
**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగష్టు20 :** రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై- రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ-, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై- కేంద్రం నుండి రాష్టానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు-, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు-చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పించన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

## జూబ్లీహిల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్

**రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారి సమీక్ష**

**హైదరాబాద్,ఆగష్టు20 :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను దృష్టి పెట్టుకుని ఇక్కడ స్పెషల్ సమ్మరీ రివిజన్ ని÷-వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. స్పెషల్ సమ్మరీ రివిజన్ షెడ్యూల్‌పై ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ బుధవారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం ఉంటుందని ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూలై 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండినవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు క్లెయిమ్స్ , అబ్జెక్షన్లు స్వీకరిస్తున్నట్లు-తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీ లోపు క్లెయిమ్స్, అబ్జెక్షన్ల డిస్పోజల్ ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబర్ 30వ తేదీన ఫైనల్ ఓటరు జాబితా పబ్లికేషన్ ఉంటు-ందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రివిజన్‌లో సహకరించాలని ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, తెలుగుదేశం, ఎంఐఎం, బహుజన సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ, సీపీఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

**నకిలీ మందుల అమ్మకాలపై కఠిన ర్యలు**
**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**హైదరాబాద్,ఆగష్టు20 :** త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ-అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం (కుష ఉషశశస షశషా) మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహారించాలని నిర్ధేశిరచారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసివేయాలని ఆదేశించారు నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్ధేశర చేశారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ధేశిరచారు. యాంటిబయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించి యాంటిబయాటిక్స్ అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డాక్టర్ల ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డ్రగ్ -టె-స్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మందులు, క్వాలిటీ- ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

# లోక్ సభలో సంచలన బిల్లు

న్యూఢిల్లీ: తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లుతో సహా మూడు బిల్లులను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. బిల్లుల కాపీలను విపక్ష సభ్యులు చింపి అమిత్ షాపైకి విసిరారు. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. అయితే ఈ బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారనే విమర్శలను కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు ప్రకటించారు. నేరం చేస్తే ప్రధాని, సీఎంలు, మంత్రులకు సైతం ఉద్వాసన పలికేలా కేంద్రం ఈ మూడు కీలక బిల్లులను తీసుకువచ్చింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే బిల్లులను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ సవరణ బిల్లు, 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులుగా వాటిని పేర్కొన్నారు. ఈ సమయంలో అధికార విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల ఎంపీలు బిల్లు కాపీలు చింపి సభలో విసిరారు. వెల్ దగ్గరికి వెళ్లి చింపిన బిల్లు ప్రతులను



టీఎంసీ ఎంపీలు విసిరారు. హెూం మంత్రి అమిత్‌షా స్థానం వైపు కూడా విసిరారు. గుజరాత్ హెూంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ అరెస్టుకు ముందే నైతిక కారణాలతో తాను రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని స్పష్టంచేశారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, రాజ్యాంగ పదవుల్లో కొనసాగడం తగదని హితవు పలికారు. ప్రతిపాదిత బిల్లులను అమిత్ షా, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేశారు. ఈ బిల్లులపై విపక్ష సభ్యులకు అభ్యంతరాలుంటే జేపీసీకి వెల్లడించాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల నిరసనలు తెలిపాయి. ఈ గందరగోళం మధ్యలోనే అమిత్ షా మూడు బిల్లుల కోసం ప్రవేశపెట్టిన తీర్మానానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో విపక్షాలు వెల్‌లోకి దూసుకురాగా, సభ వాయిదా పడింది. అయినప్పటికీ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలు చేశారు.

ఇక ఈ బిల్లులు ప్రకారం, ఐదేళ్ల జైలు శిక్ష పడే కేసుల్లో వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు 31వ రోజున తమ పదవిని కోల్పోతారు. ఒకవేళ ఎవరైనా మంత్రి పదవిలో ఉండి అరెస్టైతే వారిని తొలిగించేందుకు 30 రోజుల్లోపు రాష్ట్రపతికి ప్రధాని సిఫారసు చేయకపోయినా 31వ రోజు సదరు మంత్రి పదవిని కోల్పోతారు. ఒక వేళ ప్రధాని 30 రోజుల పాటు అరెస్టైతే ఆయన 30 రోజుల్లోపు రాజీనామా చేయకున్నా 31వ రోజున పదవి కోల్పోతారు.

## అగ్ని-5 బాలిస్టిక్ మిస్సైల్ విజయవంతం



ఒడిశా : భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన అణ్వస్త్ర సామర్థ్యం గల అగ్ని-5 బాలిస్టిక్ క్షిపణిని బుధవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి సాయంత్రం 7:30 గంటల సమయంలో ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ క్షిపణి నిర్దేశిత లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించి తన సత్తాను చాటింది. సుమారు 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగల సామర్థ్యం అగ్ని-5 సొంతం. ఈ ప్రయోగ సమయంలో క్షిపణి పనితీరు, వేగం, ట్రాకింగ్ వ్యవస్థలు వంటి అన్ని సాంకేతిక అంశాలను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అనుకున్న విధంగానే క్షిపణి అన్ని ప్రమాణాలను విజయవంతంగా అందుకుందని అధికారులు ధ్రువీకరించారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు, సైనిక ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ పరీక్ష సజావుగా సాగింది. భారత రక్షణ వ్యవస్థలో అగ్ని-5 క్షిపణి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అయిన ఇది, అణ్వాయుధాలను మోసుకెళ్లే సామర్థ్యంతో దేశ రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ఈ విజయవంతమైన పరీక్షతో రక్షణ సాంకేతికతలో స్వావలంబన దిశగా భారత్ మరో బలమైన అడుగు వేసినట్లయిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తాజా విజయంపై డీఆర్‌డీఓ శాస్త్రవేత్తల బృందాన్ని పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్‌నామినేషన్

### ప్రధాని మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు



న్యూఢిల్లీ: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రిపై అనూహ్య దాడి

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

### సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

### విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

న్యూఢిల్లీ: జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు.



మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## లోక్‌సభలో కిలక బిల్లులు

### స్వాగతించిన కాంగ్రెస్ ఎంపి థరూర్




న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి స్వంత పార్టీకి ఝలక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు వ్యతిరేకిస్తున్నా శశిథరూర్ మాత్రం బీజేపీ సర్కారు కొత్తగా తెచ్చిన బిల్లును స్వాగతించారు. మంచి బిల్లు అంటూ కితాబిచ్చారు. లోక్‌సభలో మోదీ సర్కారు కొత్తగా మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు- కస్టడీలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా, ముఖ్యమంత్రులనైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. ఈ బిల్లుని విపక్ష పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఈ బిల్లును క్రూరమైందిగా అభివర్ణించారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ప్రియాంక వ్యతిరేకిస్తే, అదే పార్టీకి చెందిన శశిథరూర్ మాత్రం ఇది మంచి బిల్లు అంటూ స్వాగతించారు. అంతేకాదు, ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన అంశం అన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపే అంశం మీద కూడా శశిథరూర్ పాజిటివ్‌గా స్పందించారు. అది ఎంతో మంచి విషయమని.. మన ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు- తెలిపారు.

## ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

### అవసరమైతే నియంత్రణ విధించండి

### అమిత్‌షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ-వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు-న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.




## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

### లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# వచ్చే ఏడాది మార్చిలోగా 10 లక్షల ఇళ్ల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధవారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం.. రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు. రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర



మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళు ,, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది. ఈ సమావేశంలో మంత్రులు కొలుసు పార్థసారథి, పొంగూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

**అమరావతి :** రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలిసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ- ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ-రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని



ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు- చేసినట్లు- ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడిదారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

## వివాదంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా

**అమరావతి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అధికార పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలపై పలు ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి.. ఇక, టీడీపీ ఎమ్మెల్యేలు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు.. ఎమ్మెల్యేలకు టీ-డీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చెబుతున్నా... వార్నింగ్‌లు ఇస్తున్నా.. కొందరి తీరు మారడం లేదట.. అయితే, తాజాగా మరో టీ-డీపీ ఎమ్మెల్యే వివాదంలో చిక్కుకున్నారు.. శ్రీశైలం శిఖరం చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆయన అనుచరుల దాడి చేశారంటూ ఫారెస్ట్ సిబ్బంది ఆరోపిస్తున్నారు.. రాత్రి శిఖరం చెక్ పోస్ట్ దగ్గర తన వాహనాన్ని



ఆపి హంగామా చేశారని.. శ్రీశైలం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆయన అనుచరులు దాడి చేశారంటున్నారు ఫారెస్ట్ బీట్ సిబ్బంది.. ఆత్మకూరు నుంచి వస్తూ శిఖరం చెక్ పోస్ట్ దగ్గర తన వాహనాన్ని ఆపి ఆ రహదారిలో విధులకు వెళ్తున్న అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే అడ్డుకున్నారని చెబుతున్నారు.. సున్నిపెంటలోని తమ కార్యాలయం నుంచి విధులకు వెళ్తున్న ఫారెస్ట్ డీఆర్‌వో మురళీ నాయక్, ఫారెస్ట్ గార్డులు గురవయ్య, మోహన్ కుమార్, డ్రైవర్ కరిముల్లాలను దుర్భాషలాడారని అన్నారు.. ఆపై ఫారెస్ట్ వాహనాన్ని తానే నడుపుతూ ఫారెస్ట్ సిబ్బందిని కూడా వాహనాల్లో ఎక్కించుకు ఎమ్మెల్యే వెళ్లారని అంటున్నారు.. తెల్లవారుజామున రెండు గంటల వరకూ వారిని ఎమ్మెల్యే, ఆయన అనుచరులు తిప్పినట్టుగా తెలుస్తుండగా.. ఫారెస్ట్ గార్డ్ గురవయ్యపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారని చెబుతున్నారు... ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి , ఆయన అనుచరులు తమపై దాడి చేశారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఫారెస్ట్ సిబ్బంది.. ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేశారు ఫారెస్ట్ సిబ్బంది.. డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి దాడి ఘటనను వివరిస్తామన్నారు. ప్రభుత్వం పరంగా ఆ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని, ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శరీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచరులు దాడి చేశారని అటవీశాఖ ఉద్యోగులు ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టు -టైగర్, మార్కాపురం డివిజన్‌లోని నెక్కంటి రేంజ్ అటవీ ఉద్యోగులపై మంగళవారం రాత్రి శ్రీశైలం సమీపంలోని శిఖరేశ్వరం వద్ద ఎమ్మెల్యే, అనుచరులు దాడి చేశారని శ్రీశైలం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం

**కర్నూలు :** జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఆడుకోవడానికి వెళ్లిన ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, చిగిలి గ్రామంలోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే ఆరుగురు విద్యార్థులు పాఠశాల సమీపంలో ఆడుకునేందుకు వెళ్లారు. అక్కడ ఉన్న ఓ నీటి కుంట వద్దకు చేరుకున్న చిన్నారులు, అదుపుతప్పి ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ఆరుగురూ అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది: సీఎం చంద్రబాబు**

ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆరుగురు చిన్నారులు ఒకేసారి మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. "ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబాలకు తీరని లోటు. వారికి కడుపుకోత మిగిల్చింది. ఈ ఘటన అత్యంత బాధాకరం" అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముఖ్యమంత్రి, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.



## ఏఐ ద్వారా రెండు గంటల్లోనే శ్రీవారి దర్శనం



**తిరుపతి :** ఏఐ ద్వారా భక్తులకు రెండు గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు- తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు -టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా? అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఒంటిమిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు- కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళ్లు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ-టెండర్ల ద్వారా హోటళ్ల కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ- ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం.బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించామని నాయుడు తెలిపారు. టిటిడి పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. తీర ప్రాంతాల్లో మతమార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మించాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. టిటిడి అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు ఉన్నాయి. ఆలయాల విషయమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతామని అన్నారు.

## మాజీమంత్రి కాకాణి జైలు నుంచి విడుదల

**నెల్లూరు :** నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు నుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విడుదల అయ్యారు. 86 రోజుల పాటు- జైల్లోనే రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనపై ఎనిమిది కేసులు నమోదు చేయగా.. అన్నిట్లో బెయిల్ రావడంతో ఇవాళ రిలీజ్ అయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే ఆయనకు కాకాణి పూజిత, ఎమ్మెల్సీలు మురళీ, చంద్రశేఖర్ రెడ్డితో పాటు- ఇతర నేతలు స్వాగతం పలికారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్ననే విడుదల కావాల్సి ఉంది.. మరి ఎందుకో వాయిదా పడింది.. నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలే నా ఆస్తి.. కేసుల గురించి ఎక్కడ ప్రస్తావించకూడదు.. అందుకే మాట్లాడడం లేదన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్, మంత్రిగా పని చేసిన నన్ను చాలా రోజుల పాటు- జైలుల్లో పెట్టారని పేర్కొన్నారు. నాపై ఏడు పీటీ- వారెంట్స్ వేశారు.. ఎన్నికల సమయంలో జరిగిన లిక్కర్ కేసులు తిరిగి ఓపెన్ చేశారు.. వైఎస్ జగన్ జిల్లాకి రావడానికి కూడా నిబంధనలు పెట్టారు.. అయినా నా కోసం జగన్ జిల్లాకి వచ్చారని కాకాణి తెలిపారు. అయితే, ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి మీద దాడి చేసి.. ఆయన మీదే రిటర్న్ కేసులు పెట్టారు అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసులు, జైళ్లు మమ్మల్ని ఆపలేవు.. టీ-డీపీ నేతలు చేసే దోపిడీ మీద భవిష్యత్తులో విచారణ ఉంటు-ంది.. తప్పు చెయ్యలేదు, బెయిల్ ఇవ్వమని కోరాను తప్పా.. ఆరోగ్యం బాగాలేదని ఎప్పుడు బెయిల్ అడగలేదు.. మా పంథా కొనసాగుతూనే ఉంటు-ంది.. విడుదల వాయిదా పడటంతో మరో కేసు ఉంటు-ందేమో అని అనుకున్నా.. జైలు మొత్తం వైస్సార్సీపీ నేతలే ఉన్నారు.. ధైర్యంగా పోరాడతాం.. ఎక్కడ ఉన్నా.. నా పోరాటం ఆగదని కాకాణి వెల్లడించారు.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు

### పదివేలమంది ఆడపడచులకు సారెతో పాటు చీర

### పిఠాపురం మహిళలకు పవన్ కానుక

**అమరావతి :** శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మి వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మిా వ్రతం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభ మవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటు-ంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు- చేసుకోవాలని మహిళలకు సూచించారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

## భద్రాచలం లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాది కొత్తగూడెం, ఆగస్ట్ 20 : ( సమయం న్యూస్ ) :** ఈరోజు ఉదయం 08.15 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది అని బుధవారం ఒక ప్రకటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నాము. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించా మని, వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి





**బాన్సువాడ, ఆగస్టు 20 (సమయం న్యూస్):** భారతదేశ మాజీ ప్రధాని, సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన నాయకుడు రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తా తో పాటు వివిధ ప్రదేశాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పలువురు నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు దేశ భవిష్యత్తు కోసం చూపిన దూరదృష్టిని గుర్తు చేశారు. 21వ శతాబ్దపు భారతం అన్న ఆలోచనతో సాంకేతికత, విద్యా రంగం, టెలికమ్యూనికేషన్ రంగాల్లో ఆధునికతకు పునాదులు వేసిన నాయకుడని కొనియాడారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థ నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.

త్యాగధనుల కుటుంబం నుండి వచ్చిన రాజీవ్ గాంధీ గారు దేశ ప్రజాస్వామ్య బలపరచడంలో అహర్నిశలు కృషి చేశారని, ఆయన త్యాగం వ్యర్థం కానిదని పేర్కొన్నారు. యువతలో కొత్త ఆలోచనలను నింపి, సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడానికి ఆయన చూపిన మార్గం మనందరికీ మార్గదర్శకమని వక్తలు అభిప్రాయపడ్డారు.నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలేక్, బాన్సువాడ తొలి మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టిబాబు మధుసూదన్ రెడ్డి,నాయకులు ఎజాజ్, గంగారం నార్ల రవీందర్, నార్ల సురేష్ ,హకీం నిజాంసాగర్ మాజీ జెడ్పిటిసి ప్రదీప్ నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు...

## రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా ఘన నివాళి

**- జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి**



**పటాన్ చెరు, ఆగస్టు 20, (సమయం న్యూస్) :** భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాహుల్ గాంధీ 81 జయంతి సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొలకూరు నరసింహారెడ్డి ఘన నివాళులు అర్పించారు. పటాన్ చెరు పట్టణంలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానిగా చేసిన సంస్కరణలతో దేశం అభివృద్ధి పథంలో నడిచిందని ఆయన అన్నారు దేశంలో 21 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు కల్పించడం, 73వ రాజ్యాంగ షెడ్యూల్ లోని పంచాయతీరాజ్ చట్టాన్ని మార్చి సర్పంచులకు చెక్ పవర్ అందించిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీ గారిని ఆయన అన్నారు టెలికమ్యూనికేషన్స్, పరిశ్రమలు, తాగు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో దేశ అభివృద్ధి కీలక మలుపు తిరిగిందని తెలిపారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ తనయుడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసే వరకు అహర్నిశలు కృషి చేస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, మాజీ పిసిసి కార్యదర్శి మతిన్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యువరాజ్, మోరే రవి, సాయిలు, ముత్యాలు, పటేల్ రాజ్, రాములు నాయక్, అక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పారదర్శకత కొరవడితే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం

- ప్రముఖ న్యాయ నిపుణులు ,
- విద్యా వేత్త మహమ్మద్ అసద్
- ( సమయం ఇంటర్వ్యూ లో...)




**ఖమ్మం , ఆగస్టు 20 : ( సమయం న్యూస్ )** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేరుగాంచిన భారత దేశంలో.... 79 ఏళ్ళ పాలనలో ఎన్నడూ లేని విధంగా మన ఎన్నికల వ్యవస్థ పై వస్తున్న ఆరోపణలు పై ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రముఖ న్యాయ నిపుణులు , విద్యావేత్త మహమ్మద్ , ఎన్నికలలో పారదర్శకత కొరవడితే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. టిఎన్ శేషన్ వ్యక్తులు ఎన్నికల సంస్థ పేరు , ప్రతిష్టను ఏ విధంగా కాపాడారో చాలామందికి తెలిసిన విషయమే , అదేవిధంగా నేడు మన ఎన్నికల వ్యవస్థపై ఆరోపణలు, విమర్శలు అందరూ చూస్తూనే ఉన్నారని ... గతంలో బ్యాలెట్ వ్యవస్థ ఉ న్న సమయంలో రిగ్గింగ్ , బోగస్ ఓట్ల కథనాలు వినిపించేవని ప్రస్తావిస్తూ సాంకేతికంగా కంప్యూటర్ మాధ్యమంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికీ నేడు వినబడుతున్న ఆరోపణలు, విమర్శలు , ఓట్ల పోలింగ్ అనంతరం పెరిగిన ఓట్లు అంశాలపై2014 తర్వాత చర్చ కు రావడం నేడు కేంద్రంలోని పాలకుల వైఖరి గురించి స్పష్టం చేస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం నిర్వాకాన్ని ,ఓట్ల మాయజాలాన్ని ప్రకటిస్తే, ఎన్నికల సంఘం వీటికి జవాబులు చెప్పలేక బెదిరింపు ధోరణిలో మాట్లాడటంసమంజసం కాదన్నారు. క్షేత్రస్థాయిలోనిజ నిర్ధారణ జరిపి , ఎన్నికల సంఘం ఇచ్చిన ఓటర్ల లిస్టు ప్రశ్నలు వేస్తున్న ప్రతిపక్ష నాయకుడు ను అఫిడవట్ అడగటం అవివేకం , హాస్యాస్పదంగా ఉ ందన్నారు. ఎన్నికల సంఘం వంటి స్వతంత్ర వ్యవస్థ పాలకపక్షాలకు అడుగులకు మడుగులు వత్తే పద్ధతి మానుకుంటే మంచిదని , లేనిపక్షంలో ఇది నియంతృత్వానికి దారితీస్తుందని హెచ్చరించారు. భారతదేశం , దేశ రాజ్యాంగం , ప్రజాస్వామ్యం , ఎన్నికల సంఘం పై ప్రపంచంలో మంచి పేరుందని , ఆ పేరును నాశనం చేయవద్దని హితవు పలికారు. ఇటీవల కాలంలో ఎన్నికల సంఘంలో మార్పుల గురించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన సూచనలు, సలహాలను కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం , బీహార్ లో ఎన్నికల ముంగట ఎస్ ఐ ఆర్ ను ప్రవేశ పెట్టడం , దేశ పౌరసత్వం కలిగిన వాళ్లకి ఓటు హక్కు , దీనికి 11 ప్రమాణ పత్రాలను సమర్పించాలని కోరడం ... రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం నర్వాకాన్ని స్పష్టం చేయడం .... గమనంలో తీసుకుంటే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందనే సంకేతాలు వెలువడుతున్నాయన్నారు. ఇది మంచిది కాదని , అధికారం, పదవులు శాశ్వతం కాదని గమనించాలని పేర్కొన్నారు.

# రాజీవ్ గాంధీ గారి 81వ జయంతి





**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి 81వ జయంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ MGM కూడలి లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాహత్ పర్వీన్ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి 11 డివిజన్ కాంటెస్టు కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిలిమాజీ సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కట్ల శీనన్న, మాజీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ పుల్లా భాస్కర్ గారు, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి గారు,మొహమ్మద్ జమీరుద్దీన్ డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్, హనంకొండ, వరంగల్, వై భాస్కర్ గారు, కడారి అశోక్ గారు, మహమ్మద్ రబ్బానీ భాయ్, సయ్యద్ ఇసాక్, పుల్ల వీరమని, పండ్ల కుమార్ గారు, రతం బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండలా, డివిజన్, గ్రామస్థాయి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నగర పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- యూసుఫ్‌గూడ సర్కిల్‌లో పారిశుద్ధ్య పనుల తనిఖీలో కమిషనర్ ఆర్.వి. కర్ణన్
- పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం
- జీహెచ్ఎంసీ ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ కు ప్రజలు సహకారం అందించాలి



**హైదరాబాద్, ఆగస్టు 20,( సమయం న్యూస్). :** నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం సేరిలింగంపల్లి జోన్ పరిధిలోని యూసుఫ్‌గూడ సర్కిల్‌లో బోరబండ కుంట, సున్నం చెరువు, ఎస్‌పిఆర్ హిల్స్, కార్మికనగర్ పీటీ పాయింట్, రహ్మత్‌నగర్, జానకమ్మతోట, నవీన్‌నగర్ ప్రాంతాలలోకమిషనర్ జోనల్ కమిషనర్ భోరడే హేమంత్ సహదేవరావు, హెల్త్ % శానిటేషన్ అదనపు కమిషనర్ సి.ఎన్. రఘు ప్రసాద్, సర్కిల్ అధికారులతో కలిసి సుమారు రెండు గంటల పాటు విస్తృతంగా పర్యటించారు.పారిశుధ్య కార్యక్రమాల పురోగతిని క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా పారిశుధ్య డ్రైవ్ , వ్యర్థాల నిర్వాహణ, ప్రజారోగ్యం పెంపొందించే విధానాలను కమిషనర్ పరిశీలించారు.వర్షాలు తగ్గుముఖం పట్టినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా



చూసేందుకు సానిటేషన్ బృందాలకు నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. జోనల్, సర్కిల్ అధికారులు ఉన్నతాధికారులు వర్షాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం రెండూ విడదీయరాని అంశాలనీ అన్నారు. నగరంలోని కాలనీల్లో పరిశుభ్రత నెలకొంటేనే నగర ప్రజలు ఆరోగ్యంగా ఉ ంటారని చెప్పారు. అందుకే ఆరోగ్యకరమైన నగర నిర్మాణమే లక్ష్యంగా మాన్సూన్ సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.నగరంలోని పౌరులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో క్రియాశీలక భాగస్వామ్యం అవుతూ... జీహెచ్ఎంసీ చేపట్టిన పారిశుద్ధ్య డ్రైవ్ కు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# హైదరాబాద్‌లో సాహస పర్యాటక సెమినార్.

- సాహస పర్యాటక విభాగాలలో భద్రత,
- స్థిరత్వం మరియు సహకారంపై దృష్టి



**హైదరాబాద్, ఆగస్టు 20, ( సమయం న్యూస్) :** భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ యొక్క హైదరాబాద్ కార్యాలయం, అడ్వెంచర్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో, బుధవారం హైదరాబాద్‌లో అడ్వెంచర్ టూరిజం సెమినార్: సురక్షితమైన మరియు బలమైన భవిష్యత్తు వైపు నావిగేటింగ్ టువార్డ్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ సెమినార్‌లో అడ్వెంచర్ టూర్ ఆపరేటర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, ట్రావెల్ ఏజెన్సీలు, ట్రావెల్ బ్లాగర్లు, అడ్వెంచర్ స్పోర్ట్స్ నిపుణులు, టూర్ గైడ్‌లు, విద్యా సంస్థలు మరియు ప్రభుత్వ అధికారుల ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 90 మంది వాటాదారులు పాల్గొన్నారు. ఈ వైవిధ్యమైన ప్రాతినిధ్యం సురక్షితమైన మరియు మరింత స్థిరమైన సాహస పర్యాటక రంగాన్ని నిర్మించడానికి పరిశ్రమ యొక్క బలమైన ఆసక్తి మరియు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి, IAS, ముఖ్యోపన్యాసం చేస్తూ, తెలంగాణ యొక్క అభివృద్ధి చెందుతున్న ట్రైల్స్ మరియు సాహస సామర్థ్యాన్ని నొక్కిచెప్పారు, సురక్షితమైన మరియు స్థిరమైన సాహస అనుభవాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్రం యొక్క చొరవలను హైలైట్ చేశారు. భారత పర్యాటక రంగం ప్రాంతీయ డైరెక్టర్ (దక్షిణ) శ్రీ డి. వెంకటేశన్, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మరియు సమాజ-శక్తివంతమైన సాహస పర్యాటక రంగాన్ని నిర్మించడం కోసం భారత ప్రభుత్వ దార్శనికతను వివరించారు, ATOAI గౌరవ కోశాధికారి శ్రీ నిరత్ భట్, సురక్షితమైన సాహసాలను నిర్ధారించడంలో ప్రమాణాలు, ప్రోటోకాల్‌లు మరియు శిక్షణ యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడారు. శ్రీ సాగర్ పింగలి (వైస్ ప్రెసిడెంట్, EEMA), ప్రొఫెసర్ వెంకట రమణ (డైరెక్టర్, NITHM), శ్రీ శేఖర్ బాబు (ATOAI) పాల్గొన్న ప్యానెల్ చర్చ మరియు శ్రీమతి అజితా మదన్ (ATOAI) మోడరేట్ చేసిన ప్యానెల్ చర్చ బలమైన శిక్షణ, సంక్షోభ నిర్వహణ మరియు సాహస చట్టానికి కట్టుబడి ఉండటం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పింది.

ఈ కార్యక్రమంలో అడ్వెంచర్ ఆపరేటర్లు, ATOAI సభ్యులు మరియు పర్యాటక అధికారులు ఆన్-గ్రౌండ్ సవాళ్లను పరిష్కరించడానికి మరియు సహకార పరిష్కారాలను అన్వేషించడానికి బహిరంగ సంభాషణలో నిమగ్నమైన ఇంటరాక్టివ్ సెషన్ కూడా ఉంది. ముగింపు ప్రసంగంలో, ఇండియా టూరిజం హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కృపాకర్ రావిపాటి, ఈ ప్రాంతంలో అడ్వెంచర్ టూరిజం వృద్ధికి మద్దతు ఇవ్వడంలో మంత్రిత్వ శాఖ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. ATOAI భద్రతా మార్గదర్శకాల పుస్తకం విడుదల మరియు పంపిణీతో సెమినార్ ముగిసింది. భారతదేశాన్ని బాధ్యతాయుతమైన, సురక్షితమైన మరియు స్థిరమైన అడ్వెంచర్ టూరిజంగా నిలబెట్టే దిశగా ఈ చొరవ ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది..

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, ఆగస్టు 20 : ( సమయం న్యూస్ )** నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు.భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు, ఈఈ బి.అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం

- పేదల కాలనీలో తక్షణమే హెల్త్ క్యాంపులు పెట్టాలి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:**
వర్షాకాల సీజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజల నివసించే కాలనీలన్నీ సమస్యలతో సతమతం అవుతున్నాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు ఎంసిపిఐ(యు) కాశిబుగ్గ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్బీనగర్ లోని కమ్యూనిటీ హాల్లో కామ్రేడ్ పోలేపాక రవీందర్ అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక నీరు నిలిచి చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తున్న దోమలు ఈగలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న పట్టించుకునే నాధుడే లేదని కనీసం బ్లీచింగ్ ఫాగింగ్ సైతం చేయడం లేదని తక్షణమే కనీస చర్యలు చేపట్టే విధంగా అధికార యంత్రాంగాన్ని పురమాయించాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అర్హులైన పేదలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఈ క్రమంలో అధికార పార్టీ కార్యకర్తల జోక్యాన్ని నివారించాలని కోరారు. లేకపోతే అర్హుల అందరితో ఆందోళన చేపట్టక తప్పదని హెచ్చరించారు. అట్లాగే పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి జాగాలకు పట్టాలిచ్చి రెగ్యులరైజ్ చేసి ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. పట్టణంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను నిర్మించే విధంగా స్థానిక కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఎంసిపిఐ(యు) కాశిబుగ్గ జోన్ కార్యదర్శిగా గోవర్ధన్ రాజు...** ఎంసిపిఐ(యు) కాశిబుగ్గ జోన్ కార్యదర్శిగా పరిమళ గోవర్ధన్ రాజు సహాయ కార్యదర్శిగా పోలె పాక రవీందర్ కమిటీ సభ్యులుగా దాసరపు అనిల్ ఎం వెంకటేష్ కె సుధీర్ కందకట్ల రఘుపతి గిరిగిరి కుమార్ కే శేఖర్ ఎండి రషీద్ ఎన్నికైనట్లు పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ తెలిపారు. కాశిబుగ్గ ప్రాంతంలోని మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నగర సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి నగర నాయకులు ఐతమ్ నాగేష్ మహమ్మద్ మహబూబ్ పాషా ఉదయశ్రీ లత ఖలీల్ రాజు రాజు సుజలా దేవి స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ లేబర్ ప్రజా పార్టీ రద్దుకు ప్రతిపాదన

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం , ఆగస్టు 20 : ( సమయం న్యూస్ )** ఎన్నికల్లో పోటీలో లేని రాజకీయ పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత్ లేబర్ ప్రజా పార్టీ గత ఆరుసంవత్సరాలుగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో గాని, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గాని, ఉప ఎన్నికలలో గాని తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్ 29A ప్రకారం ఆ పార్టీ విధివిధానాలు అమలు చేయకపోవడం స్పష్టమైందని కలెక్టర్ వివరించారు.ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్ 29A క్రింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ, పై పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించేందుకు ప్రతిపాదన చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి ఈ నెల 25వ తేదీ లోగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించవలసిందిగా సూచించారు. ఈ నెల 29వ తేదీన విచారణ నిర్వహించనున్నందున పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ తరపున ఏ అభ్యంతరం లేనట్టుగా పరిగణించి, ఎన్నికల కమిషన్ రద్దు ఉత్తర్వులు జారీ చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# తెలంగాణ లేబర్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులకు బీఐఎస్ శిక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 20( సమయం న్యూస్).:** తెలంగాణ రాష్ట్ర శ్రామిక విభాగం ఉన్నతాధికారులకు భారతీయ ప్రమాణాల బ్యూరో, హైదరాబాద్ శాఖ శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మౌలాలీలోని బీఐఎస్ కార్యాలయంలో మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో.. పని ప్రదేశాల్లో అనుసరించాల్సిన నియమాలు, పాటించాల్సిన భారతీయ ప్రమాణాలు, పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై బీఐఎస్ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.భారతీయ ప్రమాణాల్లో పొందుపరిచిన వ్యక్తిగత భద్రతా పరికరాలు (PPE), సరైన ఎంపిక, వినియోగం మరియు నిర్వహణ, రంగాల వారీ భద్రతా చర్యలు - పనిస్థలాల్లో స్పష్టత కల్పించడం, ఉద్యోగ సంబంధిత ఆరోగ్యం, భద్రతా నిర్వహణ వ్యవస్థ (IS/ISO 45001:2018), నిర్మాణ భద్రత కోడ్స్, తవ్వకం, కూల్చివేత, నిర్మాణ కార్యకలాపాల భద్రత, భద్రతా రంగులు, ప్రమాద నివారణ, దృశ్యరూపక హెచ్చరికలు తదితర అంశాలపై శాస్త్రవేత్తలు శిక్షణనందించారు. ఈ సందర్భంగా బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో భద్రత చట్టపరమైన అవసరం మాత్రమే కాదని.. ప్రతీ కార్మికుడు, పారిశ్రామికవేత్తల బాధ్యత అన్నారు. పని చేసేటప్పుడు ధరించే వస్త్రాలు, రక్షణ పరికరాలు, ఆరోగ్య సంబంధిత భద్రతా పరికరాలతో పాటు పాటించాల్సిన నియమాలనూ భారతీయ ప్రమాణాలు చెబుతాయన్నారు. ఈ ప్రమాణాలు ప్రమాదాలను నివారించడంతో పాటు కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు, అంతర్జాతీయ స్థాయిలో పని సామర్థ్యం పెంపునకు తోడ్పడతాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్, జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్లు జి సునీత, శ్యామ్ సుందర్ రెడ్డి, ఎం రాజేంద్ర ప్రసాద్తో పాటు అన్ని జిల్లాల డిప్యూటీ కమిషనర్లు, అదనపు కమిషనర్లు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులు.

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.



**రంగారెడ్డి ఆగస్టు 20 సమయం న్యూస్ .:** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వార్డు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని . దేశంలో బీదరికాన్ని పారద్రోలి నవ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, మంజుల, ప్రశాంత్ పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ సీనియర్ నేతలు



**శేరిలింగంపల్లి ఆగస్టు 20 సమయం న్యూస్.:** దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గంగారం లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ అర్పించారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్ర , సుధాకర్, మల్లి, తిమ్మన్న, రాము. సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ 3 కిలోమీటర్ రన్ ఘనంగా నిర్వహణ





**ఎల్బీనగర్, ఆగస్టు 20 (సమయం న్యూస్ )** తెలంగాణ యువతను డ్రగ్స్ మరియు మద్యపాన వ్యసనాల నుండి దూరంగా ఉంచి, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ఎల్బీనగర్‌లోని కొత్తపేట్ చౌరస్తా నుండి ఇండోర్ స్టేడియం వరకు రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ 3 కిలోమీటర్ రన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి క్రీడలను ప్రోత్సహించే సందేశాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి , ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ మధు యాష్కీ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ శ్రీ శివసేనా రెడ్డి , ఎమ్మెల్సీ శ్రీ దయానంద్ గుప్తా , మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు టీపీసీసీ సభ్యులు శ్రీ దేప భాస్కర్ రెడ్డి పాల్గొని, కొత్తపేట్ ఓమ్ని హాస్పిటల్ నుండి ఇండోర్ స్టేడియం వరకు జరిగిన రన్‌వే కార్యక్రమంలో సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థినులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, మహిళా, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు సహా ఇతర ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "మద్యపానాన్ని మానండి, క్రీడలను ప్రోత్సహించండి" అనే నినాదంతో ఈ కార్యక్రమం యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది.

## తూరుబాక రోడ్డు డైవర్షన్ పాయింట్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్పీలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 20 : ( సమయం న్యూస్ )**ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యం లో గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ,ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా కలెక్టర్ , ఎస్పీ లు బుధవారం దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్ ను తనిఖీ చేసి,ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం భద్రాచలం వద్ద కరకట్టపై నుండి గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న ఎన్ డి ఆర్ ఎఫ్ , డి డి ఆర్ ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా నేతాజీ నగర్ లో దోమల నివారణ




**శేరిలింగంపల్లి ఆగస్టు 20 సమయం న్యూస్,:** నేతాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ జిహెచ్ఎంసి శేర్లింగంపల్లి సర్కిల్ 20 ఈఎఫ్ఏ విశ్వప్రసాద్ సిబ్బంది యాదగిరి రాకేష్ నాగేష్ మహేష్ రత్నం కాలనీవాసుల సమక్షంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా డెంగ్యూ ఇతర విషజ్వరాలు ఎలా వస్తాయని వాటిని రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కాలనీవాసులకు అవగాహన కల్పించారు. బేరిరామచంద్రర్ యాదవ్ ఈ ఎఫ్ ఏ విశ్వప్రసాద్. ప్రతి ఒక్కరూ దోమల బారిన పడకుండా అవగాహన కలిగి ఉండి వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డేను పాటించాలని సూచించారు. దోమల నివారణకు కాలనీలోని ప్రతి కుటుంబం తగిన చర్యలు తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు

### ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో

# నిబంధనలు తప్పకుండా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, ఆగస్టు 20 : ( సమయం న్యూస్)** ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూలి ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీలలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ,స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని

# పోలీస్ వారిని సత్కరించిన స్వేరోస్





**సమయం వరంగల్ జిల్లా రిపోర్టర్..:** పర్వతగిరి: పర్వతగిరి మండల పోలీస్ స్టేషన్లో ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై ప్రవీణ్ గారు కానిస్టేబుల్ అనన్య గారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను ఎంపిక చేయబడి గౌరవ జిల్లా కలెక్టర్ గారి చే ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా వారిని అభినందిస్తూ స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది. స్వేరోస్ పర్వతగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎద్దు రాహుల్, దరావత్ జీవన్ ల ఆధ్వర్యంలో ఈ అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ అధికార ప్రతినిధి గారి జయరాజ్ లు మాట్లాడుతూ అనతి కాలంలోనే తమ సేవల ద్వారా మంచి గుర్తింపును పొంది ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడి ఉన్నతాధికారుల చేత ప్రశంసలు అందుకోవడం అభినందనీయమని అన్నారు. వారు తమ ఉద్యోగ భవిష్యత్తులో ఉన్నత స్థాయి పదవులను చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వేరో మండల కమిటీ నాయకులందరూ ప్రవీణ్ గారికి అనన్య గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ భద్రాద్రి జోనల్ నాయకులు జంగిలి యాకయ్య పర్వతగిరి మండల నాయకులు జైపాల్, గౌతమ్, నవీన్, వినోద్, గణేష్, సిద్ధు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## వికలాంగుల వృద్ధుల వితంతువుల సన్నాక మహాసభను జయప్రదం చేయండి



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** ఆగస్టు 28వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరుగు వికలాంగుల వృద్ధుల వితంతువుల సన్నాక మహాసభను జయప్రదం చేయండి . వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి. ఆగస్ట్ 28వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరుగు నియోజకవర్గస్థాయి వికలాంగుల వృద్ధుల వితంతువుల మరియు ఆసరా పెన్షన్ దారుల సన్నాహక మహాసభను జయప్రదం చేయాలని వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వంగూరు ఆనందరావు మాదిగ పిలుపునిచ్చినారు పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో నేడు వికలాంగుల వృద్ధుల వితంతువుల మరియు ఆసరా పెన్షన్దారుల గ్రామ సభ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని వికలాంగులు మరియు వృద్ధులు వితంతువులు ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇస్తామని హామీ ఇచ్చి నేడు 20 నెలలు గడుస్తున్న ఆ పెంచిన పెన్షన్ల అమలు చేయకపోగా రాష్ట్రంలోనే వృద్ధులు వితంతువులు, వికలాంగులను ఆసరా పెంచిందారులను మోసానికి గురిచేస్తూ రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని స్పష్టం చేసినారు పక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచి ఇస్తామన్న పెన్షన్లను మాట తప్పకుండా ఏప్రిల్ నెల నుంచి పెంచిన పెన్షన్లను ఆ రాష్ట్రంలో అమలు చేస్తుంటే తెలంగాణలో రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోనే 50 లక్షలు మంది ఆసరా పెన్షన్ దారులను నిరాశకు గురిచేస్తూ పెన్షన్లను పెంచి ఇవ్వకుండా పరిపాలన కొనసాగించటం సరైనది కాదని ఈ సందర్భంగా గుర్తు చేసినారు ఆగస్టు 28వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరుగు ఈ సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మహాజననేత సామాజిక ఉద్యమాల రథసారథి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా ఈ సభలో పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలియజేసినారు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి అన్ని సామాజిక వర్గాల వృద్ధులు వితంతువులు, వికలాంగులు మరియు ఆసరా పెన్షన్ దారులు వేలాదిగా పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు ఈ సభలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర రాజు మాదిగ పర్వతగిరి టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిన్నపల్లి వెంకన్న మాదిగ కల్లెడ గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు నక్క రాజు మాదిగ శ్రీకాంత్ మాదిగ మరియు వికలాంగులు వృద్ధులు వితంతువులు ఆసరా పెన్షన్దారులు పశువుల లక్ష్మి చిన్నపాక ఎల్లమ్మ దండి పెల్లి మల్లయ్య రాపాక వెంకటయ్య జిల్లా సారయ్య దాసరి రమ ఐత రేణుక గడ్డం సమ్మయ్య దాసరి యాకయ్య గడ్డం మోహన్ నక్క యాదమ్మ తక్కెళ్ళపల్లి కొమరమ్మ దాసరి ఉపేంద్ర దాసరి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు

ఒకరిపై మూడు నాలుగు ఇండ్లు ఉంటే

# దూసుకుపోవడమే ఇళ్లలోకి...ఇదే సమాధానం.

- రాజీవ్ గృహకల్ప ప్రజల ఉసురు తగిలింది...
- ముల్లె, మూట సదురుకున్న ఎల్లిపోతున్న అనలే...



**రంగారెడ్డి ఆగస్టు 20 సమయం న్యూస్, :** ఓట్ల కోసం పడరాని పాట్లు పడి పేదోళ్లకు ఇండ్లు దక్కకుండా అక్రమాలకు పాల్పడి విక్రయాలు జరిపిన దుష్ట శక్తులు ముల్లె.మూట సదురుకొని వెళ్ళిపోతున్న అనే ఊరికి జ్ఞాపకాలు గుర్తుకు రావాలి, బతికి ఉంటే బలుసురు కూర తిని బతకొచ్చు కానీ అందరి నోట్ల ఏ పన్ను విషయం ఉ ంటుందో తెలియదని అర్థం చేసుకొని రాజువ్ గృహకల్పను ఓట్ల కోసం అమ్ముకున్న అవగాహన లేని నాయకులు, మోచేతి నీళ్లు తాగే దుష్టశక్తులకు సమయం ఆసన్నమైంది, బుధవారం సీఎం ముఖ్యమంత్రికి రాజీవ్ గృహకల్ప అక్రమాలకు పాల్పడిన వార్తను ముఖ్యమంత్రికి ఫ్యాక్స్, ట్విట్టర్ ద్వారా ఆయన స్వగృహంలో ఉన్న సాంకేతిక పరికరాలకు వార్తా కథనాలను పంపడంతో వెంటనే చర్యలు తీసుకుంటామని హామీలు రావడంతో రేవంత్ యువసేనకు న్యాయం జరిగినట్లు అయింది, ఇక దీంట్లో ఏ ఊరు నుంచి ఏ జిల్లా నుంచి వచ్చిన వాళ్లు మూట,ముల్లె సదురుకోవాల్సి వస్తుందేమోనని ప్రజలకు నవ్వొస్తుంది, ఒక్కొక్కరు పిరికేడు లేరు, లీడర్, ఎవరికి ఇంటికా, దందాలక, పెద్దింటికా సమస్యలు మొదలయ్యాయి, ఓటు బ్యాంకుగా మారిన ఒకప్పటి గృహకల్ప ఎప్పుడు ఎవరికీ అక్కడ స్థానచలనం లేకపోవడంతో ఓటు బ్యాంకు కాదు, నిలదీసే బ్యాంకు మొదలైంది, ఒక్కొక్కరు ఒక్కొక్క వేషం వేసుకొని, నేను గుంపులు తీసుకొని కొట్టిస్తా... నా వెంబడి 30 మంది ఉ న్నారని. నేనంటే నీకు తెలియదు... అనే మాటలే 10 సంవత్సరాల నుండి విని బోర్ కొట్టింది, ఇప్పుడు



ఒక్కొక్కరిని నడి బజారులో నిలబెట్టి అడిగే ప్రశ్న రేవంతన్న యువసేనకే దక్కింది, నిన్నగాక మొన్న నెల రోజుల కింద ఓ పార్టీ పేరు చెప్పుకొని ఒకరు, మరొక ఆమె ఒక ఇంట్లో తిండి మరొక ఇంట్లో పడుకోవడం, మరొక ఆయన ఇండ్లు నాదని ఇతరులకు అద్దెలకు ఇవ్వడం, మరో ఇద్దరు పెయింటింగ్ వేసిన ఇంట్లో నుండి వెలగొట్టి ఇప్పుడు రెంటుకు ఇచ్చినారు, వీళ్లను ఉడికించి కొట్టే అవసరం ఇప్పుడు మొదలైంది, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారో చెప్పాల్సిన అవసరం ఉంది, ఒక్కొక్కరు మూడు నాలుగు రెండు ఇండ్లను కబ్జాలకు గురిచేసి పేద ప్రజలను నట్టేట ముంచారు, పేదల ఉసురు తరతరాల వీళ్ళ కుటుంబాలకు తగల అని ప్రజలు ఉసురు పోస్తున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన సరాసరి ఒక్కొక్కరికి రెండు మూడు ఇండ్లు ఉన్న వారి ఇంట్లోకి జొరబడి సామాను బయట వేసేసి జీవనం గడిపేదే. ఇది బాధితుడు లక్ష్యం. వీళ్లకు ముఖ్యమంత్రి అండగా ఉంటున్నాడు.

# పరిపాలనలో మానవత్వం - ఐ.ఏ.ఎస్ చూపుతున్న మార్గం

**కామారెడ్డి,ఆగస్టు20(సమయం న్యూస్) :** ప్రజాస్వామ్యం బలం ప్రజల విశ్వాసంలోనే ఉంటుంది. ప్రజల జీవితాల్లో నేరుగా తాకే ప్రభుత్వ పరిపాలన సజావుగా నడిస్తే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రజలు ఎదురుచూసేది ఒకటే – అధికారుల బాధ్యతాయుతమైన స్పందన. సమస్యను గమనించి తక్షణ చర్యలు తీసుకోవడం, ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండడం, న్యాయంగా వ్యవహరించడం – ఇవి పరిపాలకుడి ప్రాథమిక కర్తవ్యాలు.కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి ఐ.ఏ.ఎస్ ఈ బాధ్యతలను మానవత్వంతో కలిపి నిర్వర్తిస్తున్నారు. ఆమె పరిపాలన శైలి ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తోంది.





### ఆపదలో బాధ్యత – ఆత్మబంధువుగా నిలవడం

ఇటీవల వరదల సమయంలో ముగ్గురు గొర్రెల కాపర్లు, వందలాది గొర్రెలు ప్రాణాపాయంలో చిక్కుకున్న సంఘటనలో ఆమె చూపిన చొరవ అందరికీ ఆదర్శం. ఆపదలో ఒక అధికారి చేయాల్సిన కర్తవ్యం ఏమిటో కిరణ్మయి గారి చర్యలు స్పష్టం చేశాయి. బాధ్యతను మానవత్వంతో కలిపినప్పుడే పరిపాలన ప్రజలకు అండగా నిలుస్తుందని ఇది చూపింది.

### ఎప్పుడూ అందుబాటులో ఉండే పరిపాలన

ప్రజలు ఎదుర్కొనే సమస్య చిన్నదైనా, పెద్దదైనా వినిపించే ఓపిక, స్పందించే తక్షణతే వారికి భరోసా. కిరణ్మయి గారి శైలి ఇదే. అర్థరాత్రి అయినా అందుబాటులో ఉండటం, కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరిని సమానంగా కలవడం %–% ఇవి పరిపాలనలో నమ్మకాన్ని పెంచే విలువైన గుణాలు. ప్రజల్లోకి నేరుగా వెళ్లి, "నేనున్నాను" అన్న ధైర్యాన్ని కల్పించడం ఒక అధికారి బాధ్యతకే కొత్త అర్థం ఇచ్చింది.

### మహిళా నాయకత్వం – సమాజానికి సందేశం

ఒక మహిళా ఐ.ఏ.ఎస్ అధికారి ప్రజలకు చేరువ కావడం ప్రత్యేకత. అదే సమయంలో ఇది సమాజానికి ఒక స్పష్టమైన సందేశం కూడా. కరుణ, సహనం, శ్రద్ధ %–% ఇవి మహిళా నాయకత్వంలో సహజమైన లక్షణాలు. ఈ లక్షణాలను పరిపాలనలో కలపడం వలన ప్రజలు మరింత దగ్గరవుతున్నారు. మహిళా శక్తి సమాజానికి ఎంత స్ఫూర్తినిస్తుందో కిరణ్మయి గారి శైలి గుర్తు చేస్తోంది.

### పరిపాలనలో మానవత్వం అవసరం

మన దేశ చరిత్రలో వలస పాలన "అధికారులు – %ప్రజలు" మధ్య ఒక గోడను నిర్మించింది. ప్రజాస్వామ్యంలో ఆ గోడ ఉండకూడదు. ప్రజలతో మమేకమవడం, వారి సమస్యల పట్ల శ్రద్ధ చూపడం, సమయానికి నిర్ణయాలు తీసుకోవడం – ఇవే పరిపాలకుడి నిజమైన బాధ్యతలు. నియమ నిబంధనలు పాటించడమే కాదు, మానవత్వంతో వాటిని అమలు చేయడమే మంచి పరిపాలన.కొప్పిశెట్టి కిరణ్మయి ఐ.ఏ.ఎస్ గారు బాన్సువాడ డివిజన్‌లో చూపుతున్న పరిపాలన ప్రజలకు భరోసాన్నిస్తోంది. ఇది ప్రశంసించదగ్గ విషయం మాత్రమే కాకుండా, బాధ్యతను గుర్తుచేసే ఉదాహరణ కూడా. ప్రజలు కోరుకునేది "ప్రశంసల అధికారి" కాదుబీ తమ సమస్యల పరిష్కారానికి నిలబడే బాధ్యతాయుత అధికారి.

పరిపాలన అంటే అధికారం కాదు –అది కర్తవ్యం, బాధ్యత, ప్రజలకు భరోసా.

# రాయపోల్‌లో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



**రాయపోల్,ఆగస్టు20:** మండల కేంద్రం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించామని, వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు వాలంటరీ టీచర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీన వాలంటరీ టీచర్లకు గ్రామ స్థాయిలో శిక్షణ నిర్వహించి, సెప్టెంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 2030 నాటికి భారతదేశంలో 100% అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, సీఆర్‌పీలు, మండలంలోని పాఠశాల ఉపాధ్యాయులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్డు పరిశీలన

**- గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకట రామయ్య**



**పటాన్ చెరు, జిన్నారం, ఆగస్టు 20,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మాదారం గ్రామంలో ధ్వంసమైన రోడ్డును అధికారులతో కలిసి బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో గల మాదారం గ్రామంలో రోడ్డు పరిస్థితి చాలా అధ్వానంగా మారిందని, ఆ రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించామని ఆయన తెలిపారు. ఆర్ అండ్ బి ఏ ఈ స్పందించి త్వరలోనే రోడ్డు మన మత్తు పనులు చేయిస్తామని తెలిపారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, ఆర్ అండ్ బి ఏ ఈ ,గ్రామస్తులు, పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలపై అసిస్టెంట్ కలెక్టర్ తనిఖీలు



**కోడంగల్, ఆగస్టు 20 (సమయం న్యూస్) :** కొడంగల్ మండలంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్) హర్ష చౌదరి బుధవారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు రాథోడ్ మరియు శ్రీపతి రెడ్డి పాల్గొన్నారు.తనిఖీల్లో భాగంగా ఆయన వైష్ణవి ఏజెన్సీస్ వద్ద నిల్వలను పరిశీలించి, రైతులు అధికంగా నానో యూరియా వినియోగించేల సూచించాలన్నారు. అలాగే ఇటీవల చోటు చేసుకున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.అసిస్టెంట్ కలెక్టర్ దుకాణంలో ఉన్న ఎరువుల స్టాక్‌ను ఈ–పాస్ మెషిన్ లోని రికార్డులతో సరిపోల్చి, గ్రౌండ్ బ్యాలెన్స్ కూడా సరిగ్గా ఉందని ధృవీకరించారు. జిల్లాలో ఎరువుల కొరత ఏ విధంగా లేదని ఆయన స్పష్టం చేశారు.

# ఐదు ఎరువుల దుకాణాలపై కేసు నమోదు

**- సిపి సునీల్ దత్**



**ఖమ్మం ఆగస్టు 20: ( సమయం న్యూస్ )** యూరియా అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది ఎరువుల దుకాణదారులు యూరియా కావాలంటే ఇతర ఎరువులు, పురుగుల మందు డబ్బులు కొనుగోలు చేయాలని రైతులకు షరతులు పెడుతున్నారని, ఆలా షరతులు పెడుతున్న ఐదు ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేసి కేసులు నమోదు చేశారని బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నేలకొండపల్లి, చింతకాని, రఘునాథపాలెం, సత్తుపల్లి మండలలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు.రైతులకు యూరియాతో పాటు ఇతర బయోస్టిమ్యులెంట్ ట్యాగ్ చేసి యూరియాను విక్రయిస్తున్నట్లు గుర్తించారని తెలిపారు. వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖకు సిఫార్సు చేసినట్లు తెలిపారు.

# బోధన సిబ్బంది ఖాళీలు

**సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు,**




మోమిన్ పెట్, బూరుగుపల్లి,(పాత కలెక్టర్ ఆఫీస్) వికారాబాద్ జిల్లా లో పీజీయేతేరపి, ఫిసిక్స్, కెమిస్ట్రీ మరియు తెలుగు సబ్జెక్టులు ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఇందుకోసం కెమిస్ట్రీ, ఫిజిసిక్స్ బోదించుటాకు ఎం ఎస్సి, బి ఈ డి మరియు ఫిసియోతెరపి బోధించుటకు బి పి టి మరియు ఎం పి టి, అలాగే తెలుగు బోధించుటకు ఎం ఏ తెలుగు బి ఈ డి అర్హత కలిగి ఉండాలి.అందుకు గాను ఆగస్టు 21, 22 రోజులలో ఇంటర్వ్యూ మరియు డెమోస్ నిర్వహించబడును.ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా పాఠశాల % కళాశాల ప్రిన్సిపాల్ ఉషాకిరణ్

ఒక ప్రకటనలో కోరడం జరిగింది. తదుపరి సమచారం కోసంఈ క్రింది ఫోన్ నంబర్స్ సంప్రధించాగలరు. 6301013028,7981718918.

# బాన్సువాడలో ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

**బాన్సువాడ, ఆగస్టు 20 (సమయం న్యూస్):** చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులు కొందరు కీచకుల్లా మారిపోతుండటం సమాజానికి కలవరపెడుతోంది. అమాయక బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.ఇటీవలి కాలంలో పోలీసులు, అధికారులు పాఠశాలల్లో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల వలన విద్యార్థినులు ధైర్యం తెచ్చుకొని తమపై జరుగుతున్న అన్యాయాలను బయటపెట్టడం ప్రారంభించారు. ఆ క్రమంలో బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గణపతి అసభ్య ప్రవర్తన ఆరోపణలతో నిలిచాడు.తరగతి గదిలోనే పలువురు విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించాడని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు, చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ అధికారి స్రవంతి సంయుక్తంగా విచారణ జరిపారు. ఆరోపణలు నిజమని తేలడంతో బాధ్య ఉపాధ్యాయుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీనిపై బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# యదేచ్చగా అక్రమ మట్టి తరలింపు



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 20,(సమయం న్యూస్)** :సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామ శివారులోగల దక్కన్ ఆటో పరిశ్రమ సమీపంలోని ఫారెస్ట్,అసైన్డ్ స్థలాల నుండి రాత్రి వెళ్లాల్లో యదెచ్చగా మట్టి తరలింపు జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమాదారులు మట్టిని తవ్వుకుంటూ డబ్బులు దండుకుంటున్నారు. రాత్రి సమయాలలో మట్టిని శివనగర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న ఎల్ఈడీ పార్కు లోకి తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపును ఆపాలని,అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# పారదర్శక ఓటరు జాబితాకు సహకరించండి

● హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్



**హైదరాబాద్, ఆగస్టు 20( సమయం న్యూస్).**జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పారదర్శక ఓటరు జాబితాకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ కోరారు. బుధవారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్ స్పెషల్ సమ్మరీ రివిజన్ పై ఎన్నికల అధికారి వివరించారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు నమోదు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం సెప్టెంబర్ 2 డి సెప్టెంబర్ 17 వరకు నిర్వహించనున్నట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు తప్పని సరిగా ఓటరు నమోదు చేసుకోవాలన్నారు.సెప్టెంబర్ 2 నుండి 17 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ అవకాశం ఉందన్నారు. సెప్టెంబర్ 25 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ డిస్పోజల్ చేస్తామన్నారు. సెప్టెంబర్ 30 వరకు ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ చేస్తామని కమిషనర్ వారికి వివరించారు.

# వరదలకు దెబ్బతిన్న రోడ్డు పరిశీలన

**ఆదిలాబాద్ ఆగస్టు20( సమయం న్యూస్) :** నార్నూర్ మండలం సుంగాపూర్ వెళ్ళే మార్గంలో ఉన్న చెరువు భారీ వర్షాలకు గండి పడడంతో రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్న సందర్భంగా ఈ పరిస్థితిని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బు గుప్తా పరిశీలించారు.పరిశీలన సందర్భంగా కలెక్టర్ సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులను వెంటనే చర్యలు తీసుకుని రోడ్ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రహదారి పునరుద్ధరణ పనులను అత్యవసరంగా చేపట్టి, స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన సూచించారు.

# ఆగస్టు 22 న ప్రతి గ్రామ పంచాయతీ లో "పనుల జాతర 2025"



**మహబూబ్ నగర్ ఆగస్టు20(సమయం న్యూస్).:** లో భాగంగా కనీసం ఒక పని ప్రారంభించాలి:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22 రోజున జిల్లాలో అన్ని గ్రామపంచాయతి లలో భారీ ఎత్తున పంచాయతీ రాజ్ % గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం,కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.పి.డి..ఓ లు,ఎం.పి. ఓ లు, ఏ. పి. ఎం.లు, ఏ.పి.ఓ.లు,మిషన్ భగీరథ,పంచాయతీ రాజ్ ఏ. ఈ.లు,పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పనుల జాతర లో భాగంగా నిర్వహించాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మంత్రి, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులను ఆహ్వానించి వారి చేత గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం,కొత్తగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని కోరారు.. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పశువల పాకలు, మేకల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్. నాడెప్ కంపోస్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్స్, వ్యక్తి గత ఇంకుడు గుంతల పనులు, పంచాయతీ రాజ్ శాఖ క్రింద గ్రామ పంచాయతీ, అంగన్ వాడి భవనములు, స్కూల్ టాయిలెట్స్, అంగన్ వాడిటాయిలెట్స్ పనులు,స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ సోక్ పిట్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులుకు భూమి పూజ చేయాలని తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీ లో ఆగస్టు 22 న కనీసం ఒక పని భూమి పూజ చేయడం/ప్రారంభం చేయాలని ఆమె ఆదేశించారు .పనుల జాతర 2025 లో భాగంగా 3068 పనులకు గాను రూ.59.41 కోట్ల అంచనాలతో కొత్తగా పనులు భూమి పూజ చేసి ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు పనుల జాతర 2024 లో భాగంగా 26 నవంబర్ 2024 రోజున జిల్లాలో అన్ని గ్రామపంచాయతిలలో భారీ ఎత్తున పంచాయతీ రాజ్ % గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు ఇందులోమహిళ శక్తి ఉపాధి భరోసా క్రింద పశువుల పాకలు, అజోల్ల, నాడెప్ కాంపోస్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్స్, భుమి అభివృద్ధి పనులు. పొలం బాటలు క్రింద పొలాలకు వెళ్ళే రహదారుల పనులు,జలనిధి (జల సందాయని జన భాఘిదారి) క్రింద చెక్ డామ్స్, ఊట కుంటలు, పారం పౌండ్స్, రూఫ్ టాప్ రేన్ వాటర్ హార్ వేస్టింగ్ పనులు, బోర్ వెల్ రీచార్జ్ పనులు,రూరల్ సాని టేషన్ క్రింద వ్యక్తి గత ఇంకుడు గుంతలు, సి.సి రోడ్లు, గ్రామ పంచాయతీ మరియు అంగన్ వాడి భవనముల పనులను భూమి పూజ చేసి ప్రారంభించి, 31 మార్చి' 2025 లోపల 1943 పనులను పూర్తి చేసి, 40.62 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ పూర్తిచేసిన పనులను ఆగస్టు 22 న ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆర్.డి.ఓ నర్సింహులు, అదనపు పి.డి.లు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో వరద బీభత్సానికి డ్యామేజ్ అయినా నివేదిక ఇవ్వండి.

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ఆగస్టు20( సమయం న్యూస్) :** గత కొద్ది రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో వరదలు ఏర్పడి నష్టాలు సంభవించాయి. ఈ నేపథ్యంలో వరద నష్టాల సర్వే అంచనాల పై సమగ్ర అవగాహన కోసం జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్, అదనపు కలెక్టర్, ఆర్డీఓ, సంబంధిత జిల్లా , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సర్వే నిర్వహించి అంచనాలు తయారు చేయాలనీ, , పునరుద్ధరణ చర్యలు, అవసరమైన సహాయం అందించడం పై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అలాగే, సౌర విద్యుత్ సంస్థాపన కోసం జిల్లాలోని ప్రభుత్వ భవనాల సర్వే పై కూడా సమీక్ష నిర్వహించి, అనుసరించాల్సిన పద్ధతుల గురించి సూచనలు ఇచ్చారు.అధికారులు ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు చురుగ్గా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో వర్షానికి దెబ్బతిన్న పంటలను, రోడ్లు, తదితర వాటి అంచనాలను వేగవంతంగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు..సంబంధిత అధికారులు సర్వే నిర్వహించేటప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు శాశ్వత పరిష్కారానికి మండల, జీపీ ల వారిగా సర్వే చేసి నివేదికలు సమర్పించాలని , విద్యుత్, ఇళ్లలోకి నీరు చేరడం ప్రతీ సారి వర్షాలుపడినప్పుడు ఇదే పరిస్థితి నెలకొంటుందని, దీనికి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు మున్సిపల్, ఇరిగేషన్, తదితర సంబంధిత సిబ్బంది నిర్వహించిన సర్వే అనంతరం సూపర్ చెక్ చేయాలనీ అధికారులను ఆదేశించారు

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు : సీ.పీ సాయి చైతన్య
- మంటపాల వద్ద సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని
- నిర్వాహకులకు హితవు





**నిజామాబాద్, ఆగస్టు 20( సమయం న్యూస్).:** ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌ కర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టిం చాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచిం చారు. కాగా, వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచి ంచారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపో హలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కాగా, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరివారు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సామా జిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పర స్పర సహకారంతో శోభాయమాన ంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేం దుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులే కుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమి స్తామని అన్నారు సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాలవ్య, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవి బాబు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలి కలెక్టర్

- ప్రస్తుతం మన జిల్లా ఎల్లో అలర్ట్ లో ఉంది
- వర్షాలు వరదల వల్ల నష్టం వాటిల్లిన వాటిపై
- తాత్కాలిక మరమ్మతులు దిశగా చర్యలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ఆగస్టు20( సమయం న్యూస్).:** జిల్లాలో భారీ వరద ప్రవాహ ఉధృతి వలన నష్టం వాటిల్లిన వాటిపై తాత్కాలిక మరమ్మత్తులు దిశగా జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం కలెక్టర్ అల్లాదుర్గ్ మండలంలో పర్యటించి మండల కేంద్రం లోని బట్టి కుంట తెగిపోయిన కట్టను పరిశీలించి అనంతరం చిల్వర్ గ్రామంలోని చెరువు కట్టను ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులతో పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసాయనిప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగింది అన్నారు. వర్షాలు వరద నీటితో లోతట్టు నీరు చేరిందని. అల్లాదుర్గ్ మండలంలో వం-్షపాత నమోదు వివరాలు, వరద ప్రవాహ ఉధృతికి కోతకు గురైన రోడ్లు, చిలువూర్ చెరువు కట్టకు సంబంధించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇంకా ఆరంజ్ అలర్ట్ లో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ తెలిపారు. చెరువులు నిండి అలుగు పారి ఇండ్లల్లో ప్రవేశించే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్లు కోతకు గురైన దగ్గర,ఇసుక బస్తాలు సిద్ధం చేసుకుని అవసరమైన దగ్గర ఉపయోగించుకొని పునరుద్ధరించాలని ఆదేశించారు.లో లైన్ కాజ్ వేలుపూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారుస్పెషల్ సమ్మరీ రివిజన్ లో రాజకీయ ప్రతినిధులు సహకరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.వివిధ పార్టీల ప్రతినిధులు సందేహాలను నివృత్తి చేయడమే కాకుండా సూచనలు స్వీకరించి తప్పులు లేకుండా సమగ్ర ఓటరు జాబితా తయారీ చేస్తామ న్నారు .ఇందుకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.బీజేపీ ప్రతినిధులు మర్రి శశిధర్ రెడ్డి, కొల్లూరి ప్రవీణ్ కుమార్, పి.వెంకటరమణ, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి కె.సందేశ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మల్లంగి విజయ్, సిపిఎం ప్రతినిధి ఎం.శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు రాజేష్ కుమార్, మహ్మమద్ వాజిద్ హుస్సేన్, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి ప్రశాంత్ రాజు యాదవ్, ఎం.ఐ.ఎం నుండి సయ్యద్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

## సంజూశాంసన్ భవిష్యత్‌పై ప్రభావం






టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు-లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ- తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివర కు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ-20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు- గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ-20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ-20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు- ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు. గతేడాది చివరి నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు కలిసొచ్చింది. పొట్టి ఫార్మాట్‌లో వం-సగా రెండు సెంచరీలు బాదిన భారత క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఆసియా కప్‌లోనూ ఓపెనర్‌గా రాణిస్తే.. అతడిని పక్కనపెట్టడం మేనేజ్‌మెంట్‌కు సాధ్యపడదు. ఆసియా కప్‌తో పాటు- ఆరు నెలల వ్యవధిలో జరగబోయే టీ-20 సిరీసుల్లో ఏమాత్రం ప్రదర్శన సరిగా లేకపోయినా సంజు భవిష్యత్తు మరోసారి ప్రమాదంలో

# యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం

## టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్






ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం. బంతిని బాదాల్సినప్పుడే కాదు.. కష్టం వచ్చినప్పుడు కూడా శక్తితో ఆడేందుకు ప్రయత్నిస్తాడని.. అలాంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం కంటే, ఇలా పక్కన పెట్టడం అసంబద్ధమని అశ్విన్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల జైస్వాల్ మళ్లీ తన కెరీర్‌ను మొదటి నుంచి పునరుద్ధరించుకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చిందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రస్తుత టోర్నీ కోసమే కాకుండా.. భవిష్యత్ కెప్టెన్సీని దృష్టిలో పెట్టు-కొని తీసుకున్న నిర్ణయంగా అశ్విన్ చెప్పుకొచ్చాడు. సెలక్టర్లు శుభ్‌మాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా పరిగణించే అవకాశం ఉందని.. బహుశా అన్ని ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా కనిపించొచ్చని.. అయితే, ప్రతి ఫార్మాట్‌లో ఒకే ఒక కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని అశ్విన్ తెలిపాడు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన వెంటనే, సామ్సన్ స్థానానికి ముప్పు ఏర్పడిందని.. దీని అర్థం సంజు సామ్సన్ ఆడకపోవచ్చని.. శుభ్‌మాన్ గిల్ ఖచ్చితంగా ఆడుతాడని, ఓపెనర్‌గా వస్తాడని పేర్కొన్నారు. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని.. గతేడాది టీ-20ల్లో మూడు సెంచరీలు చేశాడని గుర్తు చేశాడు.

# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు


### కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది

### క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్



ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయి-ంతే, భారత్ - పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లు వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి - ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ-20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# శ్రేయస్కు చోటు దక్క పోవడం అన్యాయం : రాబిన్ ఊతప్ప



యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ-20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు-ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు- కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ-20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ-20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ-మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు-లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు టీ-మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ-మ్ఇండియా తరఫున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ-20 జట్టు-కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.

# యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై స్పందించిన ధనశ్రీవర్మ..!



టీమిండియా క్రికెటర్ యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై ఆయన మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ తొలిసారిగా స్పందించారు. విడాకుల సమయంలో కోర్టులో ఎదుర్కొన్న మానసిక వేదనను, ఆ తర్వాత జరిగిన టీ-షర్ట్ వివాదాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. కోర్టులో తీర్పు వెలువరించే సమయంలో ఆమె తన భావోద్వేగాలను కంట్రోల్ చేయలేక, అందరితో కలిసి కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ మాట్లాడింది. 'విడాకుల రోజున మేమిద్దరం కూడా మానసికంగా సిద్ధమయ్యే ప్రయత్నం చేసాం. కానీ, తీర్పు ఇవ్వబోతున్నప్పుడు, నా భావోద్వేగాలను అదుపు చేయలేకపోయాను. ఆ క్షణంలో నేను ఎంత బాధపడుతానో చెప్పలేక ఒక రకంగా ఏడ్చేశాను. ఆ తర్వాత చాహల్ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు' అని చెప్పింది. విడాకుల సమయంలో చాహల్ ధరించిన 'బీ యువర్ ఓన్ షుగర్ డాడీ' అని రాసి ఉన్న టీ-షర్ట్ పెద్ద వివాదాన్ని రేపింది. దీనిపై ధనశ్రీ స్పందిస్తూ 'ఈ విషయంలో ప్రజలు నన్నే నిందిస్తారని మేం ముందే ఊహించాం. టీ-షర్ట్ గురించి తెలిసేలోపే.. నాపై నిందలు మోపుతారనే అభిప్రాయం ఏర్పడింది' అని తెలిపింది. కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత చాహల్ టీ-షర్ట్‌కి సంబంధించిన వీడియోలను చూసి ఆమె ఆశ్చర్యపోయానని చెబుతూ.. 'అరే, వాట్సాప్‌లో చెప్పొచ్చు కదా! అలా ఎందుకు వేసుకున్నాడో?' అని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి సున్నితమైన విషయాలను ఎంతో పరిపక్వతతో చూసుకోవాలని భావించానని అన్నారు. 'ప్రజలను ఆకట్టుకోవడం కోసం అనాలోచిత వ్యాఖ్యలు చేయడం నాకు ఇష్టం లేదు. మా కుటుంబ విలువలను, అతని కుటుంబ గౌరవాన్ని కాపాడాలనే భావనతోనే అలా స్పందించాను' అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పరిస్థితిని వివరిస్తూ 'మహిళగా, బంధాన్ని నిలబెట్టుకోవాలని, అన్నింటినీ మినహాయించుకొని జీవనం సాగించాలని మనం నేర్చుకుంటాం. మన తల్లులు ఎంతో గౌరవంగా ఆ మాటలు చెప్పినట్లయితే, అది నిజమే' అని తెలిపారు. పెళ్లి బంధంలో ఉన్నప్పుడు, తన భర్త చాహల్‌కు తాను అండగా నిలిచానని, చిన్న చిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు అతనితో అంగీకారంగా ఉంటూ ఎప్పుడూ కృషి చేశానని ధనశ్రీ గుర్తు చేసుకున్నారు. చాహల్, ధనశ్రీ వర్మ 2020లో వివాహం చేసుకున్న తర్వాత ఐదేళ్ల వివాహ బంధం ముగియడంతో ఈ విడాకులు తీసుకున్న విషయం ఇటీవల వార్తల్లో నిలిచింది.





# డైరెక్టర్ గా షాక్ ఇచ్చిన చిరుత పిల్ల!

ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలవుతాయంటారు. తాజాగా ఈ మాట మరోసారి నిజం చేసేలా ఉంది ముంబై బ్యూటీ నేహాశర్మ. ఈ బ్యూటీ టాలీవుడ్ కి %-%చిరుత%-% సినిమాతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే గ్రాండ్ హిట్ అందుకుంది. కానీ ఆసక్సెస్ ని కంటున్యూ చేస్తూ తెలుగులో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. రెండు..మూడు తెలుగు సినిమాలతోనే బాలీవుడ్ కి పరిమితమైంది. కెరీర్ ఆరంభంలోనే హిందీ అవకాశాలతో బిజీ అయింది. కానీ నటిగా మాత్రం రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఖాళీగా లేకుండా దశాబ్దం పాటు ప్రయాణాన్ని కొనసాగించింది గానీ ఇండస్ట్రీలో నటిగా తన మార్క్ మాత్రం వేయలేకపోయింది. సినిమా ల్లో నటికంటే? సోషల్ మీడియాలో చిట్టిపొట్టి దుస్తుల్లోనే ఎక్కువగా ఫేమస్ అయింది. ఇన్ స్టా వేదికగా అమ్మడు చేసే అందాల రచ్చ అంతా ఇంతా కాదు. తాజాగా ఈ బ్యూటీ దర్శకురాలిగా కొత్త ప్రయాణానికి రెడీ అవుతోంది. అదీ ఆషామాషీ చిత్రం కాదు. ఏకంగా ఓ భారీ యాక్షన్ చిత్రానికే సంకల్పించింది. ఇందులో సిద్దాంత్ చతుర్వేది, మోహిత్ కీలక పాత్రలు పో షిస్తున్నారు. 1985 నేపథ్యంలో సాగే పిరియాడిక్ చిత్రమిది. ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది చిన్న చితాకా హీరో కాదు. నేహాశర్మ ట్యాలెంట్ ను నమ్మి ఏకంగా బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి రెడీ అవుతున్నారు. ఆయన సొంత నిర్మాణ సంస్థలోనే ఈ చిత్రం నిర్మాణం కానుంది. దీంతో నేహా శర్మ పేరు మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. అమ్మడిలో క్రియేటివ్ యాంగిల్ కూడా ఉందా? అని చర్చించుకుంటున్నారు. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి ఎరుక? అన్నట్లు ఎవరి ట్యాలెంట్ ఎంత? అన్నది ముందే అంచనా వేయ లేం. నటిగా ఫేం సాధించలేని బ్యూటీ దర్శకురాలిగా సక్సెస్ అయితే? ఆమె జాతకమే మారిపోతుంది. అసలే బాలీవుడ్ లో లేడీ డైరెక్టర్లు చాలా తక్కువ. క్రియేటివ్ రంగంలో మహిళలు కూడా రాణించాలని మేథా వర్గం కోరుకుంటోన్న నేపథ్యంలో? నేహా శర్మ కెప్టెన్ కుర్చీ ఎక్కడం ఇప్పుడో సంచలనం.

# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

## బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్

నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీక్రి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీక్రి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.



# సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

## పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు

భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు - 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷-లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది.ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷-లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.



# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# కాళేశ్వరం లో పెరుగుతున్న వరద ఉధృతి

- కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- అధికార యంత్రాంగం, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాల పల్లి ఆగస్టు20( సమయం న్యూస్).** కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు

- వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.
- నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని తెలిపారు.
- వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదన్నారు.
- పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచాలని తెలిపారు.
- అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
- అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు.
- ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టు ల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యతిగత ,పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

## జిల్లా కలెక్టర్



**సూర్యాపేట ఆగస్టు,20 ( సమయం న్యూస్). :** పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత లకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం మునగాల మండలం, తాడ్వాయి గ్రామం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో వీధులను,మురికి కాలువలు, ఇంటి ముందు ఇంకుడు గుంట లేకుండా వాడుకున్న నీరు రోడ్లపై ప్రవహించటం, కలియ తిరిగి పరిశీలించారు. జ్వరంతో ఇబ్బంది పడి తగ్గిన వ్యక్తి తో ఆరోగ్యం ఎలా ఉంది? ఏ హాస్పిటల్ లో చూపించుకున్నావు? అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక పోవటం, పరిసరాల పరిశుభ్రత లోపించడం, కొన్ని చోట్ల చెత్తను ప్రజలు ఖాళీ ప్రదేశాలలో వేయటం, జన ఆవాసాల మధ్య పిచ్చి మొక్కలు గుబురుగా ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ ప్రతి ఇంటికి ఇంకుడు గుంట నిర్మించాలని, వాడుకున్న వృధా జలాలు ఇంకుడు గుంటలోకి మళ్లిస్తే ఇండ్ల ముందు నీరు నిల్వ లేకుండా ఉంటుందని చెప్పారు. ఎక్కువ మంది గ్రామ పంచాయతీ సిబ్బంది ని ఉపయోగించుకొని ప్రతి బజారు లో జేసిబి ల ద్వారా పిచ్చి మొక్కలను తొలగించాలని, ప్రతి బజారు లో డెమోపాస్ స్ప్రే, బ్లీచింగ్ వెదజల్లాలని, ఫాగింగ్ చేయాలని ఎంపిడిఓ ను ఆదేశించి తక్షణ సహాయం కొరకు 50,000 రూపాయల చెక్ ని అందజేశారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని ప్రజలు ,ఈ విషయంలో భాద్యతగా ప్రజలు అధికారులకు సహకరించాలని, తాజా ఆహారం తీసుకోవాలని, కాచిచల్లార్చి



వడపోసిన నీరు త్రాగాలని ఇలా చేయటం ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్టవచ్చని సూచించారు. తాడ్వాయిగ్రామం లో నిర్వహిస్తున్న జ్వర సర్వే పై డాక్టర్లను అడగగా జూలై నుండి ఇప్పటివరకు 6 వ విడత సర్వే నడుస్తుందని, 93 మంది జ్వరం కేసులు నమోదు అయ్యాయని, వాటిలో 5 డెంగ్యూ కేసులు నమోదు అవ్వగా, ప్రస్తుతం 2 ఆక్టివ్ గా ఉన్నారని కలెక్టర్ కు వివరించారు. ఎ యన్ ఎం లను, ఆశా వర్కర్లను తమ పరిధిలో బాలింత లు ఎంతమంది ఉన్నారు? గర్భిణీలు ఎంతమంది ఉన్నారు ?హై రిస్క్ కేసులు ఎన్ని ఉన్నాయి ? గత నెలలో ఎంతమంది ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరి అవుతున్నారని? అడిగి తెలుసుకున్నారు. ఆదూరి సురేష్ కి చెందిన ఇందిరమ్మ ఇల్లును పరిశీలి ంచారు. అలాగే కోట లక్ష్మి పూరి గుడిసె ఇంటిని పరిశీలించి అర్హత ఉంటే వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,కష్టాల లక్ష్మి,లోడంగి నాగ సైదమ్మ లు మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కలెక్టర్ కి విన్నపించుకున్నారు. పరిశీలించి ఇవ్వాలని ఎంపిడిఓ ను ఆదేశించారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, వైద్యులు శ్రీశైలం, విన య్, వైష్ణవి, పంచాయతీ కార్యదర్శి రాము, ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# మహిళలు కుట్టు శిక్షణలో మెలకువలను నేర్చుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ఆత్మకూరులో మహిళా కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించి
- శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడిన జిల్లా కలెక్టర్



**ఆత్మకూరు ఆగస్ట్ 20( సమయం న్యూస్).:** మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు నైపుణ్య శిక్షణ అభివృద్ధి కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, కుట్టుకు సంబంధించిన మెలకువలను శిక్షణ కాలంలో నేర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.

బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఎంతమంది శిక్షణ పొందుతున్నారని, కుట్టు శిక్షణలో ఎలాంటి యంత్రాలను వినియోగిస్తున్నారని కలెక్టర్ శిక్షణ పొందుతున్న మహిళలను అడిగారు. దీనిపై మహిళలు స్పందిస్తూ కుట్టు శిక్షణ కేంద్రంలో 45 మంది మహిళలు కుట్టుకు సంబంధించిన మెలకువలను నేర్చుకుంటున్నామని, వివిధ రకాల దుస్తుల కుట్టుకు అధునాతన కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ద్వారా నేర్చుకుంటున్నట్లు బదులిచ్చారు. శిక్షణా కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్ల ద్వారా కుడుతున్న విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్కులో ఉపాధి అవకాశం వచ్చినా రాకున్నా స్వయం ఉపాధి ద్వారా



సొంత కాళ్లపై నిలబడే అవకాశం లభిస్తుందన్నారు. గ్రామాలలో సొంతంగా కుట్టు ను ఏర్పాటు చేసుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. కుట్టు మిషన్ల కొనుగోలుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ మేన శ్రీనుకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ ఆత్మకూరులో పురోగతిలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, కంకర, సిమెంటు, ఇటుకలు, స్టీల్, తదితర సామగ్రి ఎక్కడ నుండి, ఎంతెంత రేట్లకు తెచ్చుకుంటున్నారని లబ్ధిదారును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి గురించి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,ఆగస్టు 20(సమయం న్యూస్) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు చెరువుల పరిస్థితిని తెలుసుకుంటూ. ఇందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 390 చెరువులు ఉండగా,80 చెరువులు అలుగులు పారుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురియనున్న నేపథ్యంలో చెరువు కట్టల పటిష్టతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. అకస్మాత్తుగా చెరువు కట్టలు తెగిపోయే పరిస్థితులు ఏర్పడితే వెంటనే మూసివేసేలా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలన్నారు. రెవెన్యూ, పంచాయతి రాజ్, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. అతి త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డి ఈ రామస్వామి. ఏఈ లు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో " పనుల జాతర

**సూర్యాపేట ఆగస్టు20( సమయం న్యూస్) :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కూలీ కుటుంబాల జీవనోపాధులను మెరుగుపరచడానికి, ఒక ఆర్థిక సంవత్సరములో 100 రోజులు కూలీ పని కల్పించడానికి పెద్ద ఎత్తున వ్యక్తిగత మరియు సామూహిక ఆస్తుల కల్పనలో భాగంగా వివిధ రకాల పనులను చేపట్టడం జరిగింది. ఇందులో బాగంగా పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తేది:22-08-2025 న పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం మరియు కొత్త పనులకు భూమి పూట కార్యక్రమములను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను " పనుల జాతర -2025" ను నిర్వహించుటకు గౌరవ కమీషనర్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ వారు ఆదేశములు జారీ చేసియున్నారు. దీనికిగాను జిల్లాలోని (2,3) మండలాల పరిధిలోని అన్ని 48 గ్రామాలలో ఒక రోజు అనగా తేది: 22-08-2025 న "పనుల జాతర-2025" నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ముఖ్యంగా ఉపాధి హామీ పదకం, ఆర్. డబ్ల్యూ. యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన, చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంబోత్సవాలు, భూమి పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమములో గౌరవ ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గోనున్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు అనగా పశువుల కొట్టం, కోళ్ళ షెడ్, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అబోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింది వాన నీటి సంరక్షణ-భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, డట కుంటలు వంటి పనులకు ప్రారంబోత్సవాలు లేదా భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.

ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగులను మరియు పారిశుధ్య కార్మికులను, హరిత సంరక్షకులను ఈ సందర్భంగా సన్మానించనున్నారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్- ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా, జిల్లా కలెక్టర్ గారు ఆదేశించినారు.

# ఎరువుల దుకాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ పి



**మహాదేవ పూర్ ఆగస్టు20( సమయం న్యూస్). :** మహాదేవపూర్‌లోని పి.ఏ.సి.ఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఎరువుల నిల్వలు, రైతులకు అందజేస్తున్న విధానం, రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడ మోతాదులో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను బట్టి తక్షణమే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత రైతులకే ఇవ్వాలని, బయటి రైతులకు ఇవ్వొద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టా దారు పాసు పుస్తకాలు లేని రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి 2 నుండి 3 బస్తాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రయివేటు డీలర్లు యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టి ఇవ్వొద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంటలకు ఒకే సారి యూరియా వేయకుండా విడతల వారిగా ఏ మేరకు వినియోగించాలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల విక్రయాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కొరత ఏర్పడితే ప్రత్యాన్మయ ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ సుప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సరిపడా యూరియా ఉంది

**సమయానికి ఫర్టిలైజర్ షాప్ లు తెరవాలి**

**రైతులను ఇబ్బంది పెట్టొద్దు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగాం ఆగస్టు20( సమయం న్యూస్). :** వానాకాలం పంటకు సరిపడ యూరియా ఉందని... రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం నెల్లుట్ల, లింగాల ఘనపూర్ మండలంలోని ఆగ్రోస్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను, రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు ఎక్కువ రద్దీ కాకుండా.. ఉదయాన్నే షాప్ లను తెరవాలని...రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని.. రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వారి సిబ్బంది పాల్గొన్నారు

# పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలసిన క్రైమ్స్ డీసీపీ



**హన్మకొండ ఆగస్టు20( సమయం న్యూస్). :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం నూతన డిసిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. కమిషనరేట్ పరిధిలో చోరీలను నియంత్రించడంతో పాటు పెండింగ్ కేసుల్లో పట్టుకొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ నూతన డీసీపీకి పలు సూచనలు చేశారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు కృషి చేయాలి.

**ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4314.88 కోట్ల రుణాలు మంజూరు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీం నగర్ ఆగస్టు20( సమయం న్యూస్).: వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. 4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.06.2025 వరకు 32.12 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జూలై 1వ తేదీ నుండి జన సురక్ష శిబిరాలు కరీంనగర్ జిల్లాలో ప్రతిగ్రామంలో నిర్వహిస్తున్నారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ప్రతి ఒక్కరు స్కీమ్‌లలో చేరాలని సూచించారు. జిల్లాలోని సుమారు 2800 మంది మున్సిపల్ కార్మికులు మల్టీపర్పస్ వర్కర్లను ఈ బీమా లో చేర్పించామని తెలిపారు. రో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకులో సమర్పించి రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారురు్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న**

# జిల్లాలోని (9) షాపుల లైసెన్సులు రద్దు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**



**మహబూబా బాద్ ఆగస్టు20( సమయం న్యూస్). :** జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు,

జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు,

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు జమ చేయకుంటే వాహనం సీజ్

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌లివ్యక్తిగత
- వాహనాలపై పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లు
- వాహనదారులు చెల్లించని పక్షంలో వాహనాన్ని సీజ్ చేస్తామని
- వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు హెచ్చరించారు.




**హనుమ కొండ ఆగస్టు20( సమసుం న్యూస్).:** ఈ పెండింగ్ చలాన్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరడార్ఝూ లిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు,రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహనదారులు వాహనాలను నడుపతున్నారు. దీనితో పోలీసులు ట్రాఫిక్ నిబందనలు అతిక్రమించిన వాహనదారులపై ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో పోలీసులు ట్రాఫిక్ జరిమానాలు విధించడం జరుగుతొంది. విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహనదారులు సకాలంలో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11,71,094 చలాన్లు పెండిరంగ్‌లో వుందగా, వీటి మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయల్లో మొత్తం వాహనదారులు చెల్లించాల్సి వుంది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు, కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్‌లో వున్నాయి. మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మె-ంత్తం2,01,451 చలాన్లు పెండింగ్ వున్నాయని. ప్రసుత్తం జరిమానాలు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూటర్ డాటా బెస్‌లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పెండిరగ్ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసేందుకుగాను ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరుగుతుందని. పోలీసుల తనిఖీ సమయాల్లో పెండిరగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు జమచేయాల్సి వుంటుందని. ఇకపై ఎవరైన పెండిరగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపై వస్తే ప్రస్తుతం నగరంలో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లెట్ రికగ్నైషన్ కెమెరాల అధారంగా వాహనదారుడు ప్రయాణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్‌లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు మీ వాహనాలను రొడ్డుపై నిలిపివేసి జరిమానాలు క్లియర్ చేయడం జరుగుతుందని లేని పక్షంలో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుందని, కావున వాహనదారులు తమ వాహనాలపై వున్న ట్రాఫిక్ జరిమానాలను త్వరితగతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు.

# చెత్త తరలింపు వాహనాల సమాచారం నమోదు చేయాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- రాంపూర్ డంపు యార్డులో క్షేత్ర స్థాయిలో పరిశీలన...
- అగ్రిమెంట్ ప్రకారం పనులు పూర్తయితే చెల్లింపులు....





**వరంగల్ ఆగస్టు20( సమయం న్యూస్) :** చెత్త తరలింపు వాహనాల సమాచారం నమోదు జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా పరిధి రాంపూర్ లో గల డంప్ యార్డ్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్వహిస్తున్న తీరును పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ డంపు యార్డులో లెగసి వ్యర్థాల కోసం చేసిన పనుల నిర్ధారణ, బిల్లుల చెల్లింపులు వాస్తవ స్థితి గతులను తెలుసుకోవడం కోసం కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించారు. అగ్రిమెంట్ ప్రకారం పనులు జరిగాయా? అని స్మార్ట్ సిటీ ప్రతినిధులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులకు తగు సూచనలు చేసిన కమిషనర్ మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. డంప్ యార్డ్ కు చెత్తను తరలించే వాహనాలకు చెత్త తో కూడిన వాహనాల బరువు (నెట్ వెయిట్) చెత్త వేసిన తర్వాత వచ్చే బరువు (లాస్ వెయిట్) వచ్చే విధంగా ఏర్పాటు ఉండాలని, ఏ వాహనము ఎన్ని ట్రిప్పులు వేస్తుందో నమోదు చేసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లను ఆదేశించారు. చెత్త తరలింపు కోసం నిర్వహిస్తున్న పలు వాహనాల లాగ్ బుక్ లను పరిశీలించిన కమిషనర్ సరిగా వివరాలు నమోదు చేయని డ్రైవర్ ల పై చర్యలు తీసుకోవాలని ప్రత్యామ్యాయం గా మనకు డంప్ యార్డ్ లేనందున మనం క్లీన్ చేసిన 17 ఎకరాల స్థలంలో 5 ఎకరాలు ఫ్రెష్ డంప్ కు వినియోగించుకోవాలని మిగతా స్థలాన్ని ప్రాసెసింగ్ కోసం ఉపయోగించాలని స్మార్ట్ సిటీ ప్రతినిధులను కమిషనర్ ఆదేశించారు. సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ డి ఈ రవి కిరణ్ ఏ ఈ లు రామన్న సంతోష్ కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.